

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

బుధవారం 27-11-2024 పేజీలు 4

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం | విజయనగరం శ్రీకాకుళం


# ఏసీబీ వలలో 'గ్రేటర్' జెడ్సీ సింహాచలం

## జోన్-2 జెడ్సీపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు -ఉదయం నుంచీ ఇల్లు, కార్యాలయం, బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు -మొత్తం ఆరు చోట్ల తనిఖీలు





**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్ న్యూస్:** అవినీతి నిరోదశ శాఖ (ఏసీబీ) అధికారులకు మరో భారీ చేప చిక్కింది. మధురవాడలోని జీవీఎంసీ జోన్-2 జోనల్ కమిషనర్ పొందూరు సింహచలంపై మంగళవారం ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోద్కెంది. తెల్లవారు జాము నుంచి ఏసీబీ అధికారులు సింహాచలం ఇల్లు, కార్యాలయంలో సోదాలు జరిపారు. సింహాచలం అవినీతి, అక్రమాలపై వరుస ఫిర్యాదులందడంతో అధికారులు తనిఖీలకు దిగారు. అక్రమ మార్గంలో ఆదాయానికి మించి ఆస్తులు సంపాదిం చినట్టు వచ్చిన ఆరోపణలపై సోదాల అనంతరం కేసు నమోదు చేశారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్ ఆదేశాల మేరకు విశాఖ అధికారులు స్థానుకు మా మద్దత అనుమతి తో మొత్తం ఆరు ప్రదేశాల్లో సోదాలు చేపట్టారు. మధురవాడ మిధిలాపురి కాలనీలో ఉన్న సింహాచలం ఫ్లాట్తో పాటు మధురవాడలోని జోనల్ కార్యాలయం, శ్రీకాకుళం జిల్లాలోని సింహాచలానికి చెందిన ముగ్గురు బంధువుల ఇల్లు, హైదరాబాదలోని బంధువుల ఇళ్లలోనూ సోదాలు జరిపించి అవినీతి సొమ్మును కక్కించారు. ఈ సోదాలు ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు ప్రకటించారు. సోదాల్లో ఏసీబీ జేడీ ఎం. రజని, అదనపు ఎస్పీ ఎన్. విష్ణు, డీఎస్పీ బీవీఎస్ నాగేశ్వరరావు, డీఎస్పీ రమ్య పర్యవేక్షణలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు ప్రాంతాల ఏసీబీ అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే ఇప్పటి వరకూ జరిపిన విచారణలో సింహాచలం ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు గుర్తించారు. త్వరలోనే సింహాచలాన్ని అరెస్టు చేసి, కోర్టులో ప్రవేశ పెడతామని దర్యాప్తు అధికారి, విశాఖ ఏసీబీ ఇన్స్పెక్టర్ వైకె కిషోర్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# నేటి నుంచీ మళ్ళీ వాల్తేర్‌లో సీబీఐ

- భయం భయంగా డీఆర్ఎం పేషీ
- దీర్ఘ కాలిక ఉద్యోగుల్లోనే అలజడి
- ఫీల్ట్ ఉద్యోగమే ఎరగని 80 శాతం ఉద్యోగులు



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్** తూర్పు కోస్తా రైల్వేలోని ప్రధాన ఆదాయ వనరుగా పేర్గాంచిన వాల్తేరు డివిజన్ ఇటీవల కాలంలో తరచుగా అందరి నోటా నానుతోంది. దీనికంతటికీ గత వారంలో వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ సీబీఐకి చిక్కడమే. ఆ నాటి నుంచీ వాల్తేరు డివిజనల్ కార్యాలయంలోని అధికారులందరిలో అలజడి రేగుతోంది. ఏ క్షణాన సీబీఐ అధికారుల నుంచి పిలుపొస్తుందేవోనన్న భయం వారిని వెంటాడుతోంది. గత వారంలో వరుసగా నాలుగు రోజులు దాడు లు చేసిన సీబీఐ అధికారులు మళ్లీ తాము 27వ తేదీన వస్తామంటూ వెళ్లిపో యారు. అప్పటి వరకూ ఫైళ్లను తారు మారు చేయొద్దని, ఎలాంటి లాబాదేవీలు చేయొద్దని హెచ్చరికలు జారీ చేశారు. యధావిధిగా ఫైళ్లను ఉంచాలని స్పష్టం చేశారు. అయితే ఆ రోజు నుంచీ భయం భయంగానే ఉన్న వాల్తేరు అధికారులకు మళ్లీ సీబీఐ నుంచి 27వ తేదీ దాడుల్లో ఏం చేస్తారనే దానిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రధానంగా డీఆర్ఎం పేషీలో దీర్ఘ కాలంగా ఉన్న ఉద్యోగుల్లో మరింత వణుకు పుట్టుకొస్తోంది. అక్కడున్న ఉద్యోగుల్లో 80 శాతం మంది దీర్ఘ కాలంగా ఉండడమే కారణంగా చెప్పుకుంటున్నారు. ఓ అధికారి అయితే ఏకంగా 18 ఏళ్ల పాటు అదే పేషీలో పని చేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. క్లర్కుగా కెరీర్ ఆరంభించినప్పటి నుంచీ అంచెలంచెలుగా ఆ పేషీలో కీలక పీఠాన్ని అధిరోహించారని చెప్పుకుంటున్నారు. మరి కొందరైతే భడా బాబుల వద్ద గ్రూపు డి పోస్టుల్లో నియమితుల్కెన తర్వాత నేరుగా పేషీలోకి చొరబడి...అక్కడే తిష్ట వేశారని వాస్తవానికి వారంతా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉన్నా పేషీని పట్టుకునే వేలాడుతున్నారని చెప్పుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో గ్యాంగ్‌మెన్.. ఇతర టెక్నీషియన్ పోస్టుల్లో పని చేయాల్సిన ఉద్యోగులు కూడా అధికారుల పేర్లు చెప్పుకుని ఏళ్ల తరబడి డీఆర్ఎం పేషీలోనే తిష్ట వేయడం వెనుక జరిగిన మంత్రాం గంపై కూడా సీబీఐ అధికారులు కూపీ లాగుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే బుధవారం నుంచీ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ చేసిన లావా దేవీలకు సంబంధించి మరింత కీలకమైన గుట్టును రాబట్టే పనిలో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహిస్తారని ప్రచారం జరుగుతోంది.

## శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహోత్సవముల పోస్టర్‌ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### మొదటి లక్ష్మీవారం పంచామృత అభిషేకం టికెట్‌ను కొనుగోలు చేసిన ఎమ్మెల్యే



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 2 నుంచి 30వ తేదీ వరకు జరిగే శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మా సోత్సవముల పోస్టర్‌ను మంగళవారం సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆవిష్కరిం చారు. మొదటి గురువారం 5వ తేదిన, రెండవ గురువారం 12 వ తేదీన, మూడో గురువారం 19వ తేదీన, 4 గురువారం 26వ తేదీన ఉత్సవ పర్వదిన ములు జరుగు తాయని తెలిపా రు. 22వ తేదీన వేదసభ, అర్చక సదస్సు, 28వ తేదీన రదయాత్ర , 26వ తేదీన సహస్ర ఘటాభిషేకం, మహా అన్నదాన ప్రసాదం జరుగుతాయని ఈఓ శోభారాణి గారు తెలిపారు. అనంతరం మార్గశిర మాసం మొదటి లక్ష్మీవారం సాయంకాలం 6.00 గం. ల నుంచి 7.00 గం.ల వరకు జరుగు ప్రత్యేక పంచామృత అభిషేకం లో విశాఖపట్నం సౌత్ నియోజక వర్గ శాసన సభ్యుల కుటుంబం సమేతంగా పాల్గొనేందుకు రు.7500/- ల టిక్కెట్టును కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈవో తిరుమలేశ్వర రావు, ఈ ఈ రమణ పాల్గొన్నారు.

## బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిపించాలని దాఖలైన

# పిటిషన్ కొట్టివేత

**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** బ్యాలెట్ పేపర్ల ద్వారా దేశంలో ఎన్నికలు జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కోర్టు మంగళవారం కొట్టి వేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మత ప్రచారకుడు డా.కె.ఏ. పాల్ దాఖలు చేసిన ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి.వరలే లతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టి వేసినట్టు వెల్లడించారు. వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ.వి.ఎం.లు టాంపరింగ్ కు గురవుతున్నాయని పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతున్న విషయాన్ని పిటిషనర్ డా. పాల్ ప్రస్తావించగా, జస్టిస్ విక్రమ్ నాథ్ ఈ విషయమై మాట్లాడుతూ "ఎన్నికల్లో తాము గెలిస్తే ఈ.వి.ఎం.లు టాంపరింగ్ కాలేదని, ఎన్నికల్లో ఓటమి పాలయితే టాంపరింగ్ జరిగిందని కొన్ని రాజకీయ పార్టీలు వ్యాఖ్యానించడం పరిపాటిగా మారిందని పేర్కొన్నట్టు తెలిపారు.

## మన రాజ్యాంగం విశిష్టత

# ప్రతీఒక్కరికీ తెలియాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మేజర్‌న్యూస్, నవంబరు 26:** భారత రాజ్యాంగం గొప్పదనం, విశిష్టత ప్రతీఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, మన రాజ్యాంగాన్ని ఆమోదించి మనకి మనం అర్పించుకున్న దినంగా రాజ్యాంగ దినోత్సవాన్ని పేర్కొన్నారు. అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించి, దాని గొప్పదనం ప్రతీఒక్కరికీ తెలియాలన్న ఉద్దేశంతో 2015 నుంచీ నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతీఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. అంతకుముందు

తరువాయి-2లో

# 'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ లో ఒకరు సస్పెన్షన్

### జోన్ 8లో ఇద్దరికీ షోకాజ్ నోటీసులు



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం జోన్ -8 టౌన్ ప్లానింగ్ లో విధుల్లో నిర్లక్ష్యం వహించి బాధ్యతను విస్మరించిన వార్డ్ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ సుబ్బ లక్ష్మిని సస్పెండ్ చేయడం తో పాటు అదే జోన్ లో పర్యవేక్షణ లోపంలో నిర్లక్ష్య ధోరణిని కనబరిచిన అప్పటి టీపీవో తేజేశ్వరరావు, అప్పటి ఏసీపీ రఘునాథరావులకు కూడా షోకాజ్ నోటీస్‌లను జారీ చేసినట్టు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జోన్-8. వార్డు-97, సుజాతానగర్‌లో ఒక నివాస భవనానికి ఆ ఇంటి యజమాని తన నివాస భవనం నకు స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగు గా ఉపయోగించుటకు, గ్రౌండు ఫ్లోరు మరియు ఆపై రెండు అంతస్తులు నిర్మించుటకు జివిఎంసి అనుమతులను ఇచ్చిందని కమిషనర్ వివరించారు. సదరు ఇంటి యజమాని అనుమతులు లేకుండా అదనంగా 3 అంతస్తులు అక్రమంగా నిర్మించియున్నందున సంబంధిత వార్డు ప్లానింగు సెక్రటరీ ని వివరణ కోరగా తగిన వివరణ

తరువాయి-2లో

# భారత పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించింది

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 26,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. భారత రాజ్యాంగం అమలు లోనికివచ్చిన నవంబరు 26 తేదీని పురష్కరించుకొని మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం సాధనకు, నేటి భారతదేశ రూపకల్పనకు ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేసారని తెలిపారు. భారతదేశం అనేక మతాలు, సంస్కృతుల సమ్మేళనమని, ఇక్కడి ప్రజలు పరమత సహనం, శాంతి సౌభ్రాతృత్వాలతో జీవిస్తారన్నారు. ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా బ్రతికేలా జీవించుటకు వీలుకల్పిస్తూ భారతదేశంలో రాజ్యాంగాన్ని రూపొందించి, 1949 సంవత్సరం నవంబరు 26వ తేదీన అమలులోనికి తీసుకున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలో వ్యక్తి స్వేచ్ఛ,హక్కులతో పాటు ప్రతి వ్యక్తికి విధులు కూడా పొందుపరిచాన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మూల అంశాలుగా తీసుకొని రాజ్యాంగం రూపొందించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలోను లేనంత స్వేచ్ఛ మన దేశంలో ఉందని, కావున రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు భాద్యతలను స్వీకరిస్తూ, దేశ అభివృద్ధికి, సమైక్యతకు పాటుపడాలని తెలిపారు. ఈ దేశంలో పుట్టడం మన అదృష్టమని, భవిష్యత్ తరాలను దేశభక్తులుగా తీర్చిదిద్దాలని, దేశ అభ్యున్నతికి అందరూ పాటుపడాలన్నారు. దేశ ప్రజలందరూ శాంతి, సామరస్యాలతో జీవించాలని, తోటి భారతీయులపట్ల సోదరభావం, స్నేహం కలిగిఉండాలని, రాజ్యాంగ

తరువాయి-2లో

# విద్యాప్రమాణాలు మెరుగు పడకపోతే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్** విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడక పోతే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు మారాలని అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల విద్యాధికారులు లకు బేస్లైన్ ఎగ్జామ్ దిశ కార్యక్రమం అమలుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మండల

తరువాయి-2లో

## వైజాగ్ నేవీ మారథాన్ ఏర్పాట్లపై

# జీవీఎంసీ కమిషనర్ పరిశీలన



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్** విశాఖ నగరంలో డిసెంబర్ 15న వైజాగ్ నేవీ మారథాన్ జరగబోతున్నందున సంబంధిత ఏర్పాట్లలో లోపాలు లేకుండా అవసరమగు అనుమతులను మంజూరు చేయాలని జీవీఎంసీ అధికారులకు

తరువాయి-2లో

# రైళ్లలో రాజ్యాంగం పట్ల ప్రాముఖ్యత కల్పించాలి

### వాల్తేర్ డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహు



**విశాఖపట్నం, నవంబర్ 26, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగం పట్ల ప్రజలు, ప్రయాణికుల్లోనూ అవగాహన కల్పించాలని వాల్తేరు డీఆర్ఎం మనోజ్ కుమార్ సాహు పిలుపునిచ్చారు. ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం విశాఖలోని దొండపర్తి డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ ప్రవేశికను గట్టిగా చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ప్రకటించారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు గౌరవ సూచకంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. 1949 నవంబర్ 26 న భారత పార్లమెంటు అధికారికంగా రాజ్యాంగాన్ని ఆమోదించిందని,

తరువాయి-2లో

# రైళ్లలో రాజ్యాంగం పట్ల ప్రాముఖ్యత కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

అమోదించిన రాజ్యాంగం జనవరి 26, 1950 నుండి అమలులోకి వచ్చిందని వివరించారు. రైల్వేలోని అన్ని విభాగాల్లోనూ, వివిధ స్టేషన్లు, డిపోల్లో సిబ్బంది, అధికారులు కూడా పీఠిక చదివి వినిపించారు. చాలా మంది ఉద్యోగులు వర్చువల్ పీఠిక పఠనంలో నిమగ్నమై ఉన్నారు. అదనంగా, రాజ్యాంగ దినోత్సవం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు రైల్వే స్టేషన్లు మరియు రైళ్లలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసే బ్యానర్లు మరియు పోస్టర్లు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం (ఇన్‌ఫ్రా) ఈ. శాంతారామ్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్, బ్రాంచ్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ ప్రవేశికను గట్టిగా చదివారు.

# జీవీఎంసీ కమిషనర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన వైజాగ్ నేవీ కెప్టెన్, రేస్ డైరెక్టర్ టి.ఆర్.ఎస్ కుమార్, జీవిఎంసి అధికారులతో కలిసి ఆర్.కె. బీచ్ సమీప ప్రాంతాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో డిసెంబర్ 15వ తేదీన వైజాగ్ నేవీ మారథాన్ 42 కిలోమీటర్లు రన్ ఆర్కే బీచ్ నుండి భీమిలి వరకు నేవీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నందున అందుకు చేస్తున్న ఏర్పాట్లు వివరాలను నేవీ కెప్టెన్ టి.ఆర్.ఎస్ కుమార్ ను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వైజాగ్ నేవీ మారథాన్ కు సంబంధించి తాగునీరు, ఎలక్ట్రిసిటీ, బార్కేడింగ్, అంబులెన్సులు, పార్కింగ్, హోర్డింగ్స్, డిజిటల్ స్క్రీన్ హోర్డింగ్స్ నేవీ తరఫున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అందుకు తగిన జీవీఎంసీ పర్మిషన్లను మంజూరు చేయాలని, పారిశుద్ధ్యం పనులు, ఫైర్ సేఫ్టీ వాహనాలను ఏర్పాటు చేయాలని నేవల్ కెప్టెన్ కమిషనర్ ను కోరగా .., కమిషనర్ స్పందిస్తూ వైజాగ్ నేవీ మార్తాన్ లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొననున్నందున జీవీఎంసీ తరఫున కావలసిన అనుమతులను మంజూరు చేస్తూ, అవసరమగు ఏర్పాటులను చేపట్టవలసిందిగా ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్ రాజుకు, సిసిపి ఏ.ప్రభాకర్ రావుకు, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశిస్తూ, ఈ మారథాన్ రన్ లో జీవీఎంసీ తరఫున అధికారులు, ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు, డీసీపీ హరిదాసు, ఏసీబీ సి.హెచ్.మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మన రాజ్యాంగం విశిష్టత

(మొదటి పేజీ తరువాయి)

వరకు ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని నిర్వహిం చేవారని అన్నారు. ప్రతీ పౌరుడు మన రాజ్యాంగం యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, మన పెద్దలు ఎంతో శ్రమపడి మన రాజ్యాంగాన్ని రూపొం దించారని అన్నారు. ప్రపంచంలోని ఉన్నతమైన వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, మంచిని గ్రహించి మనకు అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో భారత దేశం ఒక దేశంగా మనుగడ సాధించి నిలదొక్కుకొనడానికి ఈ రాజ్యాంగం ఎంతగానో దోహద పడిందని అన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.బాలాజీ మాట్లాడుతూ, రాజ్యాంగం రూపకల్పన, దాని విశిష్టతను వివరించారు. సభికులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత పౌరులందరికి రాజ్యాంగం సమాన హక్కులు కల్పించింది

(మొదటి పేజీ తరువాయి)

స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగ నిర్మాణానికి డా.బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ప్రపంచంలో వివిధ దేశాలలో గల రాజ్యాంగాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి రాజ్యాంగంలోని మంచివిషయాలను సంగ్రహించి మనదేశానికి తగినట్లుగా రాజ్యాంగాన్ని రచించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తికి న్యాయం, సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ, సంక్షేమ ఫలాలు అందేలా రాజ్యాంగ నిర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి బి.వి.రాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, కలెక్టరు కార్యాలయ సెక్షనుసూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'గ్రేటర్' టౌన్ ప్లానింగ్ లో ఒకరు సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనందున విధులు పట్ల భాధ్యతలను విస్మరించి నిర్లక్ష్య ధోరణిని వహించినందునకు గాను తక్షణమే ఆమెను సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీచేయడమైనదని మరియు అదే జోన్ లో గతం లో విధులు నిర్వహించిన టౌన్ ప్లానింగు అధికారి డి.తేజేశ్వరరావు కు మరియు అసిస్టెంట్ సిటీ ప్లానరు ఇన్ చార్జ్ సి.హెచ్.రఘునాధరావు లకు విధులు పట్ల పర్యవేక్షణా లోపం కనబరిచి నిర్లక్ష్యం వహించినందుకు గాను షోకాజ్ నోటీసులు జారీ చేసి నిర్ణీత గడువులోపల తగిన వివరణ ఇవ్వవలసిందిగా ఆదేశించడమైనదని కమీషనరు తెలియజేసారు. టౌన్ ప్లానింగు విభాగం లో అక్రమ, అనధికార నిర్మాణాలపై నిర్లక్ష్యం వహించినా, భాధ్యతలను విస్మరించినా అధికారులు, ఉద్యోగులు మరియు వార్డు ప్లానింగు సెక్రటరీలపై కఠిన చర్యలు తీసుకొబడుతాయని కమీషనరు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# విద్యాప్రమాణాలు మెరుగు పడకపోతే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ లోపం వలనే విద్యార్థుల విద్యాసామర్థ్యాలు సక్రమంగా లేవని అన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఎం. ఇ. ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులకు బేస్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందని విద్యార్థులను ఎబి సిడిలు గా విభజించి సిడి గ్రూపులలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలన్నారు. సిడి విద్యార్థుల స్థాయి నుండి ఎబి స్థాయికి వచ్చేలా బోధించాలని అన్నారు. ఎం ఇ ఓలు తనిఖీకి వెళ్లి నపుడు ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టి బోధిస్తున్నది లేనిది తప్పని సరిగా పరిశీలించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు మూడవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవ లేకపోతున్నారని అన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించి విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తగిన సూచనలు సలహాలు అందించాలని అన్నారు. ప్రతీ విద్యార్థికి సమగ్రంగా రాయడం, చదవడం రావాలని అన్నారు. బేస్ లైన్ ఎగ్జామ్ గతంలో ఎప్పుడూ నిర్వహించడం జరగలేదన్నారు. ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి విద్యార్థుల విద్యా నాణ్యతలు మెరుగు పరచాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన అంశాలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాలను పరిశీలించి స్టార్ రేటింగ్ ఇస్తామన్నారు. ఈనెల 29,30 తేదీలలో మార్గదర్శిని వర్కుషాపు నిర్వహిస్తామన్నారు. ఎటిడబ్ల్యూ ఓలు, ప్రధానోపాధ్యాయులు, ఎం ఇ ఓలు ప్రతీ పాఠశాల నుండి ఇద్దరు మెంటార్సు పాల్గొనాలని సూచించారు. మార్గదర్శి ని కేరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. శిక్షణా కార్యక్రమానికి ఇంటర్మీడియెట్ కళాశాలలను ఎవరూ పాల్గొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డి. ఇ. ఓ బ్రహ్మాజీ రావు, 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓలు, ఎం. ఇ. నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి నారాయణ రెడ్డి రంపచోడవరం,చింతూరు పర్చువల్ గా పాల్గొన్నారు. డివిజన్లకు సంబంధించిన అధికారులు.

# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

శృంగవరపుకోట, నవంబర్ 26, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మండలంలోని వివిధ కార్యాలయాల్లో స్కూల్లో కళాశాలలోనూ మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుణ్యగిరి వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ నిర్వహణను పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల సామాజిక భవనంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గోవింద ప్రకాష్ శర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అందరూ పరిరక్షించాలని పిలుపునిచ్చారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని అయితే 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గనివాడ బాపు నాయుడు, కార్యదర్శి ముగ్గు ధర్మారావు, సహాయ కార్యదర్శి హనుమాల శెట్టి నానాజీ, స్థానికులు మట్ట వీరభద్రరావు, శ్రీనివాసరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు భారత రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించినట్లు హెచ్ ఎం బి ఉమామహేశ్వరరావు తెలిపారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి హెచ్‌ఎం బి ఉమామహేశ్వరరావు, ఎస్ ఎం సి చైర్మన్ లోతేటి ఈశ్వరరావు మరియు అధ్యాపకులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఓటరు అక్షరాస్యత వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ పితామహులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి శ్రీధర్ వేదిక ప్రతినిధి ఆర్ దుర్గాప్రసాద్, గ్రంథాలయ పాటకులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



పాయకరావుపేట నవంబర్ 26 మేజర్ న్యూస్:

పాయకరావుపేటలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను,పల్లా విలియం కేరి,తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీటీసీ రమాకుమారి, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



జామి.మేజర్ న్యూస్ నవంబర్26:

మండలం లోని భీమసింగి గ్రామం లో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు వాకచర్ల భాస్కరరావు తమ కుమార్తె కీ.శే.చిరంజీవి సత్యసౌజన్య 18 వ వర్ధంతి సందర్భంగా మంగళ వారం అయన స్వగృహం వద్ద సుమారు పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. భీమసింగి పంచాయితీ లో వున్న నాలుగు గ్రామాల్లో సిమ్మెంట్ బెంచీలు ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తన కుమార్తె వర్ధంతి సందర్భంగా అట్టాడ గ్రామంలో వున్న బి యన్ ఆర్ అశ్రమంలో వృద్దలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు,మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కాపుగంటి కృష్ణారావు, ప్రకాశరావు,విన్నకోట సీతారామయ్య, సబ్బరాజు, బి.రమేష్, మరియు వసంత భీమసింగి వాసవీ కబ్ల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సుస్థిర మనుగడకు రాజ్యాంగ పీఠిక ఆధారం

**గొట్టివలస సర్పంచ్ బోను చంద్రినాయుడు**

**పాల్గొన్న ఏపీవో గౌరీనాథ్, ఎఫ్ ఏ సూర్యనారాయణ...**



గరుగుబిల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్:

దేశ సుస్థిర మునుగడకు రాజ్యాంగ పీఠిక ఆధారమని గొట్టివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బోనుచంద్రినాయుడు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయకులు నల్ల సూర్యనారాయణ ఆధ్వర్యంలో అమృత్ సరోవర్ మంచినీటి చెరువు వద్ద మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం కు సర్పంచ్ చంద్రినాయుడుతో పాటు, ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్, క్షేత్రసహాయకులు నల్ల సూర్యనారాయణలు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ చంద్రినాయుడు మాట్లా డుతూ రాజ్యాంగపీఠిక న్యాయ, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, తదితర అంశాలను ప్రసాదిందని పేర్కొ న్నారు. ఉపాధిహామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహెూన్నత ఆశయతో రాజ్యాంగాన్ని రూప కల్పన చేశారని తెలిపారు. ఈకార్య క్రమంలో ఉపాధి హామీపథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



పాయకరావుపేట నవంబర్ 26 మేజర్ న్యూస్

పాయకరావుపేట బృందావనం ప్రాంతంలో టిడిపి సీనియర్ నాయకుడు,పాండురంగ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ళ వరహాల బాబు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగింది.ఈ కార్యక్రమంలో ఆది రాజన్, చిరుకూరి పేర్రాజు,పిన్నింటి సూరిబాబు,రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నెల్లిమర్ల, నవంబరు 26, మేజర్‌న్యూస్

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ బి గణేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని సతివాడలో ఉన్న జేటిఎన్ఎం డిగ్రీ కళాశాలలో సంకల్పం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మ ద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. గంజాయి వినియోగించినా, విక్ర యించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

**ఏకాదశి సందర్భంగా కార్తీక దీపాలు వెలిగించిన**

# వివేకానంద ట్యూషన్ విద్యార్థులు..





విశాఖపట్నం, నవంబర్ 26 మేజర్ న్యూస్:

కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా, వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు భక్తి శ్రద్ధలతో గాయత్రి హెూమం నిర్వహించి, ఓంకార రూపంలో దీపాలను వెలిగించి భక్తితో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, కార్తీక మాసం మొదలు ప్రతి సోమవారం భక్తిశ్రద్ధలతో గాయత్రి మంత్రం పఠిస్తూ గాయత్రి హెూమం నిర్వహించి, సంకీర్తనలు చేస్తూ, దీపాలను వెలిగించి ఆధ్యాత్మికతను అలవర్చుకున్న ట్యూషన్ విద్యార్థులను ఆయన అభినందించారు. సంస్థ సభ్యులు. నల్ల రాజు, కనకమహాలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో నామ సంకీర్తనలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈపీడీసీఎల్ లో 75వ రాజ్యాంగ దినోత్సవం



విశాఖపట్నం, నవంబర్ 26 మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం సంస్థ కార్పోరేట్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమములో సంస్థ సిబ్బంది అందరితో సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టరు పృథ్వీతేజ్ ఇమ్మడి భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, ఎన్.వి.రమణమూర్తి, సిజిఎమ్ లు డి.సుమన్ కళ్యాణి, జె.శ్రీనివాసరావు, అచ్చి రవికుమార్, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.అశోక్ కుమార్, జనరల్ మేనేజర్లు మరియు కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించట అందరి భాధ్యత

కంచిలి, నవంబర్ 26, (మేజర్ న్యూస్



భారత రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించటం మన అందరి బాధ్యత అని కూటమి సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం , నవంబర్ 26 న భారత రాజ్యాంగం 75 వ దినోత్సవం పురస్క రించుకొని కంచిలి సచివాలయం కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, పితామహుడు డా.బి.ఆర్. అంబేద్కర్ గారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను పఠిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యంగ ప్రవేశిక: భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక,ఆర్థిక, రాజకీయ,న్యాయన్ని, ఆలోచన,భావప్రకటన, విశ్వాసం,ధర్మం,ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోను, అవకాశాల్లోను,సమానత్వాన్ని చేకూర్చుటకు వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి 1949, నవంబర్ 26 తేదిన మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపికచేసికొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం.టిడిపి నేత జగదీష్ పట్నాయిక్ ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య పితామహుడు గాందీ విగ్రహానికి పూల వేసి భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రంలో స్దానిక సర్పంచ్,ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతికి ఎంపికైన శంకర్ ఫౌండేషన్ న్యూస్ లెటర్ 'విజనరీ ఇన్సైట్స్'

విశాఖపట్నం, నవంబర్ 26 మేజర్ న్యూస్:

శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, నాయుడుతోట విశాఖపట్నం, నెలవారీ వార్తాలేఖ "విజనరీ ఇన్సైట్స్" కు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ స్ ఐ) జాతీయ అవార్డు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకోందని మీడియా ప్రతినిధి తెలిపారు, రాయ్పూర్లో డిసెంబర్ 20 నుండి 22, 2024, వరకు జరగనున్న 46వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్లో ఈ అవార్డును శంకర్ ఫౌండేషన్ కు బహుకరిస్తారని . ఈ అవార్డును పి ఆర్ స్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్, పి ఆర్ స్ ఐ సెక్రటరీ జనరల్ డాక్టర్ పి ఎల్ కె మూర్తి ప్రకటించారు. నేత్ర వైద్య రంగంలో తాజా పోకడలు, ఆవిష్కరణలు, కృత్రిమ మేధోసంపత్తి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పాత్రపై ప్రధానంగా దృష్టి సారించి వార్తాలేఖను ప్రచురించి నందుకు శంకర్ ఫౌండేషన్కు ఈ అవార్డు లభించిందని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కు పేరు, కీర్తిని తీసుకొచ్చినందుకు ట్రస్ట్ బోర్డ్ కె రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్) శంకర్ ఫౌండేషన్ న్యూస్ లెటర్ "విజనరీ ఇన్సైట్స్" సంపాదకీయ బృందాన్ని, ఎడిటర్ కె బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పి ఆర్ అండ్ లైసన్ ) ని అభినందించారు. ఈ మైలురాయిని సాధించినందుకు జాతీయ స్థాయిలో ప్రతిష్ఠ ఉన్న ఈ అవార్డుకు ను సాధించినందుకు సంపాదకీయ బృందాన్ని కొనియాడారు.

# కష్టానికి ఘన సత్కారం

**- తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి.**

**- విశాఖ డెయిరీ డైరెక్టర్ వెన్నె సన్యాసినాయుడి కి తెలుగుదేశం పార్టీ మరియు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఘన సత్కారం**

గుర్ల నవంబర్ 26 మేజర్ న్యూస్:



గుర్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద. విశాఖ డెయిరీ డైరెక్టర్ గా నియమితులైన గుర్ల మండలం మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడుని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన మరియు తెలుగుదేశం పార్టీ విభాగాల తరఫున ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్య క్షులు డాక్టర్ సుంకరి రమణ మూర్తి మాట్లాడుతూ, విశాఖ డెయిరీ డైరెక్టర్ గా నియమితులైన వెన్నె సన్యాసినాయుడిని సత్కరిం చుకోవడం అంటే "కష్టాని" కి ఘనసత్కారం చేయడమేనని పేర్కొన్నారు. గత 40 సంవత్స రాలుగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేష కృషిచేసిన సన్యాసినాయుడు సామాన్య పార్టీ కార్యకర్తలకు ఆదర్శనీయుడని, అతని నాయకత్వంలో ఈ ప్రాంతంలో పార్టీ చాలా పటిష్టంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విశాఖ డెయిరీ లో దాదాపు మూడు లక్షలమంది పాడి రైతులు ఉన్నారని , గత ప్రభుత్వంలో ఈ పార్టీ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పాడి ఉత్పత్తికి సరైన గిట్టుబాటు ధర లేక అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారని విశాఖ డెయిరీ పాలకమండలి లో ఈ ప్రాంతం నుంచి పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం తగిన విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శెట్టి తవుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కనిమేరక కృష్ణ, పున్నపురెడ్డి శ్రీను, గేదెల శ్రీను, వల్లూరు భాస్కరరావు, సుంకర ఉపేంద్ర,, పిన్నింటి చంటి, వల్లూరు నాయుడు, సుంకరి శ్రీనివాస్, నీలిరోతు అప్పారావు, మరియు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వ్యక్తికి వాసుపల్లి రూ. 5000 సాయం

**- సూపర్ సిక్స్ ను తక్షణమే అమలు చేయాలి... - జగనన్న ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగించాలి... మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి" గణేష్ కుమార్**



విశాఖపట్నం, నవంబరు 26: ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదుకున్నారు. పేదవాళ్లకి అందిస్తున్న సహాయ సహకారంలో భాగంగా 38 వ వార్డుకు చెందిన చేపల బంగారు రాజుకు రూ. 5000 ల నగదు ను మంగళవారం ఆశీలమెట్ట కార్యాలయంలో వాసుపల్లి అందజేశారు. మదర్ థెరిస్సా, బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో పేదలకు అందిస్తున్న ఆర్థిక సాయం తనకెంతో సంతృప్తినిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి మెరుగైన విద్యా, వైద్యం పేదలకు అందించారని, అలాగే ప్రతి మధ్య పేద తరగతి కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపాయి అవినీతి లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అర్థ సంవత్సరం గడిచినప్పటికీ పేదవాడికి ఒక్క సంక్షేమం కూడా అందలేదని విమర్శించారు. జగనన్న హయంలో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన మెడికల్ కాలేజీలు, నూతన పోర్టు నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అందాల్సిన భరోసా, బడ్జెట్లో నిధులు కూడా కేటాయించలేదని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని హామీలిచ్చీ ఆరు నెలలు గడుస్తున్న ఒక్క సిక్స్ కూడా కొట్టలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పునరాలోచన చేసి జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు పేదలకు చేరవేసేలా చూడాలని హితవు పలికారు.

కార్యక్రమంలో 37 వార్డు కార్పొరేటర్ జానకిరామ్, 29 వార్డు అధ్యక్షులు పీతల వాసు, 35 వార్డు అధ్యక్షులు కనకా రెడ్డి, లింగం శ్రీను, దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, మహేష్ బాబు ఫ్యాన్స్ ప్రెసిడెంట్ అప్పారావు, గనగళ్ల రామరాజు, చింతకాయల వాసు ఆకుల శ్యామ్ తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# గజపతినగరంలో మరమ్మతుకు నోచుకోని చేతి బోరు



బోరు రిపేరు పనులను చేపడుతున్న సిబ్బంది

## నేటి దినపత్రిక సూర్య వార్తకు స్పందన

**- యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు**

చోడవరం, నవంబర్ 26, మేజర్ న్యూస్- మండలంలోని గజపతినగరం గ్రామ జంక్షన్ ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద గల మంచినీటి చేతిబోరు పనిచేయక పోవడంతో సమస్యను నేటి దినపత్రిక సూర్య లో "గజపతినగరంలో మూడు రోజులుగా మరమ్మతుకు నోచుకోని చేతిబారు" భక్తులు, స్వాముల ఇక్కట్లు పేరుతో మంగళవారం ప్రచురించడం జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి, తక్షణం బోరు రిపేరు చేయాలని సంబంధిత అధికారులను కోరడంతో మంగళవారం ఉదయం యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టి తాగునీటి సమస్యను తీర్చారు. సమస్యపై తక్షణం స్పందించిన అధికారులను, పంచాయతీ సెక్రటరీ, బోర్ మెకానిక్ లను స్థానికులు, భక్తులు , ఆంజనేయ స్వామి, అయ్యప్ప స్వామి మాలధారులు అభినందించారు. పంచాయితీ సెక్రటరీ కె వి కే బి రావు, వీఆర్ఏ దుర్గారావు, బోర్ మెకానిక్ నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప చరిత్రాత్మక సామాజిక పత్రం భారత రాజ్యాంగం

**- దేవరాపల్లిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు - పలుచోట్ల అంబేద్కర్ కు ఘన నివాళులు**



దేవరాపల్లి, నవంబర్ 26, మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్ప చరిత్రాత్మక సామాజిక పత్రం అని, అటువంటి రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని తహసిల్దార్ పి. లక్ష్మీదేవి, ఎస్ఐ టి. మల్లేశ్వరరావు అన్నారు. దేవరాపల్లిలో మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం కాటపల్లి అప్పారావు అధ్యక్షతన 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన కళామండలి రాష్ట్ర కార్యదర్శి, పాటల తూటా ఉదయభాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అనంతరం మండలంలోని తెనుగుపూడి గురుకుల కళాశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొని సామాజిక చైతన్య గీతాలను ఆలపించారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, జిల్లా హూమన్ రైట్స్ వైస్ చైర్మన్ కార్లి సాయి సుందర రావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు కె. వి రమణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు, పిఈటి జి. తరుణేశ్వరరావు, మండల నాయకులు పతివాడ



నాగభూషణం, పరవాడ అప్పారావు, మచ్చ వీర్రాజు, కంచిమాల అప్పారావు, తాడి ఎర్నిబాబు, దువ్వాడ రమేష్, మల్లేటి అర్జున్, సబ్బవరపు మాలిబాబు, ఉల్లి శ్రీను, కన్నాబత్తుల రాజు, రొప్పల రాజు, సబ్బవరపు దారప్ప, దండు పూతిక, కాటపల్లి శ్రీను, డప్పు రాజు, కాటపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం అందించాలి

**తోటగరువు ప్రాథమిక పాఠశాల తనిఖీలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, నవంబర్ 26 : చినగదిలి మండల పరిధిలో ఉన్న తోటగరువు ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు కల్పించిన వసతులు, ఇతర పరిస్థితులను క్షుణ్నంగా పరిశీలించారు. మంగళవారం మధ్యాహ్నం భోజన సమయానికి వెళ్లిన ఆయన మధ్యాహ్న భోజన పథక అమలు తీరును, నాణ్యతను పరిశీలించారు. నిర్వహణ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అయితే మధ్యాహ్న భోజనం పెట్టే చోటు సరిగ్గా లేకపోవటం, అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆడుకునే క్రీడా స్థలం నిర్వహణ కూడా సరిగ్గా లేకపోవటం, ఇనుపరాడ్లు అడ్డదిడ్డంగా ఉండటాన్ని తప్పుబట్టారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగ్గా నిర్వహించాలని విద్యార్థులకు ఆరోగ్యకర వాతావరణంలో ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా స్థలాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్త డబ్బాలను ఏర్పాటు



చేయాలని చెప్పారు. ఈ క్రమంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పర్యటనలో ఆయన వెంట డీఈవో ప్రేమ్ కుమార్, ఎంఈవోలు, ఇతర అధికారులు ఉన్నారు.

**ఆరిలోవ యూపీహెచ్సీలో ఓపీ సంఖ్య పెరగాలి**

క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆరిలోవ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఓపీ సంఖ్య, మందుల నిల్వలను సరిచూసిన ఆయన పలు అంశాలపై వైద్యాధికారులకు సూచనలు జారీ చేశారు. మెరుగైన సేవలందించాలని, ఓపీ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని చెప్పారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరూ వినియోగించుకోవాలి

**అడ్వకేట్ జి.పి. మధురా గ్రేస్.**

పాయకరావుపేట నవంబర్ 26 మేజర్ న్యూస్:



రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అడ్వకేట్ జి.పి.మధురా గ్రేస్ తెలిపారు. స్పేసెస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ దినోత్సవ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26వ తేదిని జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. దేశ ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ. రామకృష్ణారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారుడు లోహిత్‌ని అభినందించిన జిల్లా కలెక్టర్

డుంబ్రిగుడ, నవంబర్ 26, మేజర్ న్యూస్



ఇటీవల రాజమండ్రి, గుంటూరు లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన శెట్టి లోహిత్ ను మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిశారు. క్రీడాకారుని అభినందించి డిసెంబర్ నెలలో (ఒడిస్సా) భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో వెళ్లేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అన్నారు. చదువుతోపాటు క్రీడారం గంలో మంచి నైపుణ్యత సాధించి దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ నెల విశాఖ పట్నం ఆంధ్ర యూనివర్సిటీ అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబరికి సురేష్ కుమార్, కుటుంబ సభ్యులు రవి, సంజీవ్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ... కర్తవ్యాలను అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించాలి

**కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అధికారులు**

విశాఖపట్టణం, నవంబర్ 26 : ఎందరో త్యాగధనుల కృషి, శ్రమ ఫలితంగా రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రతి ఒక్కరూ తమరి విధులను, కర్తవ్యాలను అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కుల, మత, లింగ వివక్ష లేని సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 సంవత్సరాలు గడిసిన క్రమంలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు కలెక్టరేట్ మీటింగు హాలులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించగా వారిని అనుసరిస్తూ కలెక్టరేట్ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాజ్యాంగ రూపకల్పనలో ముసాయిదా కమిటీ ఛైర్మన్ అంబేద్కర్, సభ్యులు ఎంతో శ్రమించారని, భావితర అవసరాలను దృష్టిలో ఎన్నో అంశాలను పొందుపరిచారని గుర్తు చేశారు. వాటి ద్వారా ప్రజలకు అన్ని రకాల హక్కులు, స్వేచ్ఛలు లభించాయన్నారు. సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ సమానత్వం అందుతున్నాయంటే రాజ్యాంగం ఫలితమేనని పేర్కొన్నారు. రూపకర్తల త్యాగాలను, సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. హక్కులను పొందటంతో పాటు, విధులను కూడా సక్రమంగా నిర్వర్తించాలని, సమాజంలోని తోటివారికి తోడ్పడాలని హితవు కలెక్టర్ పలికారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఎన్.ఐ.సి. అధికారి పాషా, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మహాసభను జయప్రదం చేయండి



డుంబ్రిగిడ, నవంబర్ 26 మేజర్‌న్యూస్

డిసెంబర్ 4,5 న జరిగే అల్లూరి జిల్లా సిపిఎం పార్టీ ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గుంటసీమలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ మహాసభలో ముఖ్యంగా గిరిజన చట్టాలు ,గిరిజన హక్కులు, జీవో నెంబర్ 3 చట్టబద్ధత, నిరుద్యోగ యువతకు ఉపాధిపై చర్చ ఉంటుందన్నారు. పివిటిజులందరికీ అంత్యోదయ కార్డులు చేసి అర్హులైన గిరిజనులు అందరికీ కొండపోడు పట్టాలు ఇవ్వాలని, పిఎం జన్మన్ గృహాలకు రూ రెండు లక్షల నుండి 5 లక్ష వరకు పెంచి, బకాయి పడ్డ కాపీ బిల్లులు వెంటనే చెల్లించాలని అనేక సమస్యల మీద కార్యచరణ రూపొందించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందించడం జరుగుతుందని చెప్పారు. అధిక సంఖ్యలో గిరిజనులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తిలక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు మెరుగు పడకపోతే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

పాడేరు నవంబరు 26: విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పడక పోతే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఉపాధ్యాయుల బోధనా తీరు మారాలని అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల విద్యాధికారులు లకు బేస్లైన్ ఎగ్జామ్ దిశ కార్యక్రమం అమలుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షణ లోపం వలనే విద్యార్థుల విద్యాసామర్థ్యాలు సక్రమంగా లేవని అన్నారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ఎం. ఇ. ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అంకితభావంతో కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులకు బేస్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగిందని విద్యార్థులను ఎబి సిడిలు గా విభజించి సిడి గ్రూపులలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలన్నారు. సిడి విద్యార్థుల స్థాయి నుండి ఎబి స్థాయికి వచ్చేలా బోధించాలని అన్నారు. ఎం ఇ ఓలు తనిఖీకి వెళ్లి



నపుడు ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు శ్రద్ద పెట్టి బోధిస్తున్నది లేనిది తప్పని సరిగా పరిశీలించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులు మూడవ తరగతి పాఠ్యపుస్తకాలు చదవ ???? పోతున్నారని అన్నారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా చర్చించి విద్యార్థుల విద్యా ప్రమాణాలపై తగిన సూచనలు సలహాలు అందించాలని అన్నారు. ప్రతీ విద్యార్థికి సమగ్రంగా రాయడం, చదవడం రావాలని అన్నారు. బేస్ లైన్ ఎగ్జామ్ గతంలో ఎప్పుడూ నిర్వహించడం జరగలేదన్నారు. ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి విద్యార్థుల విద్యా నాణ్యతలు మెరుగు పరచాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన అంశాలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాలను పరిశీలించి స్టార్ రేటింగ్ ఇస్తామన్నారు. ఈనెల 29,30 తేదీలలో మార్గదర్శిని వర్కుషాపు నిర్వహిస్తామన్నారు. ఎటిడబ్ల్యూ ఓలు, ప్రధానోపాధ్యాయులు, ఎం ఇ ఓలు ప్రతీ పాఠశాల నుండి ఇద్దరు మెంటార్సు పాల్గొనాలని సూచించారు. మార్గదర్శి ని కేరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. శిక్షణా కార్యక్రమానికి ఇంటర్మీడియెట్ కళాశాలలను ఎవరూ పాల్గొనలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, డి. ఇ. ఓ బ్రహ్మాజీ రావు, 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓలు, ఎం. ఇ. నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి నారాయణ రెడ్డి రంపచోడవరం, చింతూరు పర్యవల్ గా పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..!

- ఎమ్మెల్యే గొండు శంకర్- వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యేకు ఘనసన్మానం



శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని వాడాడ గ్రామంలో వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులను ఆదుకు నేందుకు టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. గతంలో నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఆదరణ పథకాన్ని ప్రవేశపెట్టికి వారికి పనిముట్లు, రుణాలు అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. అధిక శాతం సబ్సిడీపై పనిముట్లను అందజేయడంతో వారంతా ఆర్థిక నిలదొక్కుకునేందుకు ఆస్కారం లభించిందన్నారు. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాలన్నీ రద్దు చేసి నాయీ బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో నాయీ బ్రాహ్మణులకు కరెంట్ బిల్లు చెల్లింపులో రాయితీలు కల్పించడం జరిగిందని వివరించారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన మాదిరిగా నాయీ బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందజేసి వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా నిలదొక్కునేలా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నాయీ బ్రాహ్మణ సామాజికవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ వజ్రోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి



రణస్థలం,నవంబర్ 26, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి అద్భుతమైన పునాది. 2024వ సంవత్సరంలో రాజ్యాంగ వజ్రోత్సవాలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, ఢిల్లీలోని నూతన పార్లమెంట్ భవనంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ , ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, రాజ్యసభ మరియు లోక్‌సభ సభ్యులతో కలిసి విజయనగరం పార్లమెంట్ సభ్యులు మరియు ఐ.టి & కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగను అధికారికంగా జరిపించాలి

ఆముదాలవలస, నవంబర్ 26, మేజర్‌న్యూస్



రాష్ట్రంలో ఉన్న అన్ని క్రైస్తవులతో అధికారికంగా క్రిస్మస్ పండగ జరిపించాలని క్రైస్తవ మైనారిటీ రాష్ట్ర టిడిపి వైస్ ప్రెసిడెంట్ రాడా విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం విలేకరు లతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వ అధికారికంగా జరుగుతున్నావని, మన రాష్ట్రంలో కూడా అదే విధముగా జరిపిం చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వీటిపై దృష్టి పెట్టాలని కోరారు.. అన్ని నియోజకవర్గాల్లో క్రైస్తవ ప్రజలతో స్థానిక ఎమ్మెల్యే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని పండగ వాతావరణంలో జరిపిస్తే క్రైస్తవులందరూ సంతోషపడతారని, వారిని సంతోష పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా చేపట్టి క్రైస్తవుల యొక్క మన్ననలను ప్రభుత్వం పొందాలని కోరారు.

# నూతనముగా వరి కోతలు చేపట్టవద్దు



- వ్యవసాయ అధికారిని కె. సునీత

నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్

బంగాళాఖాతంలో వాయు గుండం ప్రభా వంతో ఈనెల 28, 29, 30 తేదీలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్న సందర్భంగా రైతులు నూతనంగా వరి కోతలు చేపట్టవద్దని నరసన్నపేట మండల వ్యవసాయ అధికారి కె. సునీత విజ్ఞప్తి చేశారు.మంగళవారం వ్యవసాయ అధికారిని మండలంలోని కొన్ని గ్రామాలలోని వరి పొలాలను సందర్శించి రైతులకు సూచనలు చేశారు.రానున్న మూడు రోజులు కొత్తగా వరి కోతలు చేపట్టవద్దని, కోత చేసిన చేను కుప్పలు వేసి జాగ్రత్త చేసుకోవాలని, వరికుప్పలపై పరదాలు కప్పి తడకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, నూర్పిడి చేసిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశంలో భద్రపరుచుకోవాలని రైతులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# కూటమి పాలనలో రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు

-రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం-వైఎస్సార్ సీపీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్-జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

ఆమదాలవలస, నవంబర్ 26, మేజర్‌న్యూస్



రాజ్యాంగం లోని హక్కులు ప్రజలకు వరం లాంటివని వైయస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం ఆమదాలవలసలోని జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డా,,బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం చింతాడ రవికుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుంచి విముక్తి పొంది మన ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని మన దేశానికి ఒక రాజ్యాంగం కల్పించుకుని ప్రజా ప్రభుత్వం పొందినట్లు తెలిపారు. ఇందుకోసం ఎంతోమంది మహానుభావులు శ్రమించినట్లు పేర్కొన్నారు.రాజ్యాంగానికి ఆత్మ ప్రాథమికహక్కులు అని, భావప్రకటనా స్వేచ్ఛ ఒక ప్రాథమికహక్కు అన్నారు. రాజ్యాంగ పరిషత్ లోని నాటి జాతీయ నాయకులు ఎంతో ముందుచూపుతో, ప్రజాస్వామ్య పరిరక్షణ స్ఫూర్తితో భావప్రకటనా హక్కు ను రాజ్యాంగం లో పొందుపరిచారని అన్నారు. అటువంటి హక్కును నేడు ఈ కూటమి ప్రభుత్వం కాలరాస్తూ, ప్రశ్నించే గొంతును నులిమేసే విధంగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాజ్యాంగాన్ని తూట్లుపొడుస్తున్నాయని అన్నారు. మొన్నటి పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నియామకం తో అది తేటతెల్లమైందని అన్నారు. పీఏసీకి ఏ ప్రభుత్వం లో నైనా అధ్యక్షునిగా ప్రతిపక్ష నేతను నియమిస్తారని దానికి విరుద్ధంగా వారి పార్టీ నాయకులతోనే పీఏసి ఏర్పాటు చేయడంలో అంతరార్ధం ఏమిటని ప్రశ్నించారు. ప్రస్తుతం అధికారం ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రజలు ఇదంతా గమనిస్తారని, ప్రజాస్వామ్యం లో ప్రజాలే అత్యంత బలమైనవారని గుర్తెరగాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఖండాపు గోవింద రావు, సురవరపు నాగేశ్వరరావు,చింతాడ వెంకటరమణ, దుంపల శ్యామ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్

నరసన్నపేట పట్టణంలోని ఎల్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు దివ్వల కోటేశ్వరరావు 75 వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ రూపకల్పనలో రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు, రాజ్యాంగ ఏర్పాటు విధి విధానాలు విశిష్టతను, భారతదేశ లౌకిక రాజ్య నిర్మాణంలో రాజ్యాంగము పాత్ర, ప్రజలు హక్కులు బాధ్యతలు, రాజ్యాంగం కల్పించిన సార్వభౌమాధికార విధానాలు గూర్చి విద్యార్థినీ విద్యార్థులకు సవివరముగా వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు రాజ్యాంగ పీఠికను చదివి, ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మట్ట ప్రసాద్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ రక్షణ గోడలాంటిది అని, వ్యక్తి భద్రత తో పాటు సామాజిక భద్రతను అందిస్తూ ప్రజలందరి హక్కులకు భంగం కలగకుండా సమ సమాజ నిర్మాణానికి రాజ్యాంగం పునాదులు వేస్తుందని, భారత రాజ్యాంగాన్ని పౌరులందరూ గౌరవించవలసిన బాధ్యత ఉందని, రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ జగన్నాథ రావు, ఎన్ ఎస్ ఎస్ పి. ఓ . పగోటి మోహన్ రావు , మాధవరావు ఆనంద్ రావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించట అందరి బాధ్యత

- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం నవంబర్ 26, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ ధర్మాన్ని గౌరవించటం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 26 న భారత రాజ్యాంగం 75 వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, పితామహుడు డా.బి.ఆర్. అంబేద్కర్ గారు చిత్రపటానికి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను పరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎల్.శేషాద్రి, ఏఓ గోపినాథ్, ఆర్ఎస్ఐ లు, కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 75 వసంతాల భారత రాజ్యాంగదినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్

కేంద్ర గ్రంధాలయంలో 75 వసంతాల భారత రాజ్యాంగదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ముందుగా భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి శ్రీకాకుళం జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం లో కార్యదర్శి బుర్రి కుమార్ రాజు మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ గారి మార్గనిర్దేశంలో అందించిన రాజ్యాంగఫలాలు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తృత్వం దేశ ప్రజలకు అందించాయి అని వాటి విలువలు కాపాడాలి అని మరియు అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం నిరంతరం పనిచేయాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంధాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వివిజివిఎస్ శంకర రావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పి వి భాస్కర రాజు,పట్టణ శాఖ గ్రంధాలయ అధికారి బి.వి. రమణ మూర్తి సిబ్బంది ప్రత్యూష, వరలక్ష్మి, రాంబాబు, రామ్మోహన్ పాల్గొన్నారు.

# సుందర శ్రీకాకుళాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయం

- కనీస మౌలిక సదుపాయాలే లక్ష్యం- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్- పీఎన్ కాలనీలో రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్

సుందర శ్రీకాకుళాన్ని తీర్చిదిద్దడమే తమ ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని పీఎన్ కాలనీలో రోడ్లు, కాలువ పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు కూడా నిర్మించక పోవడంతో నగరంలోని అనేక డివిజన్లలో సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో నగర ప్రజలు తనకు ఎంతగానో సహాయ సహకారాలు అందజేశారని వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు చేపడతానని అన్నారు. ఇప్పటికే నాగావళి నదీ తీరాన రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేపట్టామన్నారు. ప్రజలు ఆమోదయోగ్యమైన మాస్టర్ ప్లాన్‌ను కూడా రూపొందించడం జరుగుతుందని వివరించారు. పీఎన్ కాలనీలో ప్రజలు గతంలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొనే వారిని వారి కోసం మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టి తాగునీటి కొరత లేకుండా చూస్తామని హామీనిచ్చారు. భవిష్యత్‌లో శ్రీకాకుళాన్ని సుందర శ్రీకాకుళంగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ప్రధాన నగరాలను తీసిపోని విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవం



నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్

నరసన్నపేట కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట న్యాయస్థాన న్యాయమూర్తి శ్రీమతి హరిప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. భారతదేశ మనుగడకు రాజ్యాంగం దిక్సూచి వంటిదని, న్యాయవ్యవస్థకు మూలాధారం భారత రాజ్యాంగమే అని భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించి ఉన్నతమైన భావాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ పి పి శాంతి, న్యాయస్థాన సూపరిండెంట్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను, అంబేద్కర్ రాజ్యాంగ ప్రతి రూపకల్పనలో చేసిన సేవలను న్యాయవాది డి. రాజ్ కుమార్ వివరించారు.

# ఘనంగా 75వ రాజ్యాంగ ఉత్సవాలు

రణస్థలం, నవంబర్ 26, మేజర్‌న్యూస్



భారత రాజ్యాంగ 75వ ఉత్సవాలు రణస్థలం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించా రు. దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్ష కార్యద ర్శులు టి సుర ప్పుడు, సోమా దల రమణ మాట్లా డుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మార్పులు చేయటా నికి కొంత మంది ప్రయత్నిస్తున్నారని, దళితుల ఐక్యత దెబ్బతీయదానికి కుట్రలు పన్నుతు న్నారని దానిలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ చేశారని, వర్గీకరణ అడ్డుకోవ టానికి ప్రతి ఒక్క దళితులు ఐక్యంగా పోరాడే సమయం వచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో ఎస్సీలు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాకేటి పోతయ్య మండల దళిత మహాసభ మండల శాఖ సభ్యులంతా పాల్గొన్నారు.

# సంకల్పం తోనే సన్మార్గం

- తాత్కాలిక సరదాలకు వాడే డ్రగ్స్ ..జీవితానికి కీడు- మత్తు పదార్థాలు వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలి- గంజాయి నియంత్రణకు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నా కార్యక్రమమే సంకల్పం- జిల్లాలో పాఠశాల,కళాశాలలు విరివిగా అవగాహన కార్యక్రమాలు- డ్రగ్స్ గురించి సమాచారాన్ని అందించేందుకు రద్దీ ప్రదేశాలు, ఆర్టీసీ కాంప్లెక్స్,కళాశాలలో 'డ్రాప్ బాక్సులు' ఏర్పాటు- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

శ్రీకాకుళం, నవంబర్ 26, మేజర్‌న్యూస్



సంకల్పంతోనే విద్యార్థులు చదువుకున్న వయసులో చెడు వ్యసనాలకు, చెడు అలవాటులకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవగలరని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, మాదక ద్రవ్యాలు పూర్తిస్థాయిలో అరికట్టేందుకు జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రతిష్టాత్మకంగా "సంకల్పం" పేరిట మంగళవారం స్థానిక రాజీవ్ గాంధీ మెడికల్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఇప్పటికే సంకల్పం పేరిట మొదటి ప్రాధాన్యతగా గంజాయి నిర్మూలన, మహిళలు చిన్నపిల్లలు పై జరుగుతున్న దాడులు నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన ,రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు ప్రజలకు సేవ చేసే విభాగాలు పోలీసు, వైద్యవృత్తులని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గుర్తు చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ అన్నది నేడు సమాజం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని అన్నారు. ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో సైతం గంజాయి వినియోగం పెరిగిపోయిందన్నారు. శ్రీకాకుళం జిల్లాలో కూడా గంజాయి వాడకం ఎక్కువగా ఉందని తెలిపారు. సరదాకు వాడే మత్తు పదార్థాలు వలన క్రమేపి మానసిక పరిపక్వత్వాన్ని కోల్పోయి నేర ప్రవృత్తి వెట్కపు దారి మల్లిస్తుందని తద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడితే చట్టాలు చాల కఠినంగా ఉన్నాయని కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడిన వారెవరైనా ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాథమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటి నుండి బయటపడ వచ్చునని జిల్లా ఎస్పీ అన్నారు.డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువత వారి అలవాట్లులకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు.నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులు కంటే అవగాహన కల్పించడంతోనే నిర్మూలించ వచ్చునని భావించి యువతలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు, వాటి అలవాటు నుండి బయటపడేందుకు 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విద్యార్థులు ఒకసారి డ్రగ్స్‌ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని,కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించడం వలన త్వరితగతిన వాటికి బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని విద్యార్థి దశలో ఉన్నప్పుడు గ్రహించలేరన్నారు. కావున కళాశాల పరిసర ప్రదేశాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎవరైనా క్రైస్తవ జరిపితే అట్టి వారి సమాచారాన్ని సంబంధిత పోలీసులకి తెలపాలని కోరారు. డ్రగ్స్ తో పాటు ఇతర సమాచారాన్ని కూడా తెలిపేందుకు రద్దీ ప్రదేశాలు, ఆర్టిసి కాంప్లెక్స్ లు కళాశాలలో పోలీస్ డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నామని అట్టి బాక్సులలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని తెలపాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు.రిమ్స్ వైద్య కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట చలం మాట్లాడుతు.. 18,25 సంవత్సరాల యువతకు ఆలోచన పరిజ్ఞానం చాలా తక్కువగా ఉంటుందని కావున ఏ నిర్ణయం తీసుకున్నప్పటికి ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించి, చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు. ఈ వయసులో యువత ఎక్కువగా మంచి కన్నా చెడికే ఆకర్షితులవుతారని కావున మత్తు పదార్థాల వలన అనేక అనర్థాలు, దుష్ప్రభావాలు కలుగుతాయి కాబట్టి అటువంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన కోరారు.డ్రగ్స్ వినియోగం నియంత్రణ, మత్తు పదార్థాలు వినియోగం వలన కలిగే అనర్ధాలు పై వైద్య విద్యార్థులు రూపొందించిన గోడ పత్రికలను జిల్లా ఎస్పీ తో పాటు ఇతరలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద, టూ టౌన్ సిఐ ఈశ్వరరావు, ఎస్బి సిఐ ఇమాన్యు వల్ రాజు, రాజీవ్ గాంధీ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ ప్రకాష్, పద్మా ,ప్రొఫెసర్స్ అసిస్టంట్ ప్రొఫెసర్స్ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం, నవంబరు 26, మేజర్‌న్యూస్



స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్ లో గల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర మరియు కాకినాడ శ్రీ ఆదిత్య సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎ ఒ ఆర్,జిల్లా న్యాయవాది ఎ. శ్రీనివాసులు , ఉమామహేశ్వర రావు, జిల్లా యూత్ ఆఫీసర్ కె వి ఉజ్వల్, సి. యి. ఒ. బి వి ప్రసాద రావు (సెట్ శ్రీ), జిల్లా టూరి జమ్ ఆఫీసర్ ఎన్ నారాయణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్ , ఎన్ యస్ యస్ పి ఓ ఎం. నాగభూషణరావు , మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజల హక్కులను కాపాడడం లో మరియు ప్రభుత్వ విధానంను సక్రమంగా నిర్వహించడంలో రాజ్యాంగం పాత్ర ఎంతగానో ఉంటుంది అని తెలిపారు . ప్రత్యేకంగా భారత రాజ్యాంగం ప్రపంచంలోనే లిఖిత రాజ్యాంగంగా మరియు పటిష్ట మైన విధానంలో ఎన్నో దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలచిందని తెలిపారు. అనంతరం ప్రముఖ న్యాయ వాదులు ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఎంతో గుర్తింపుని సంపాదించినదని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాంగం మానవ హక్కులను పరిరక్షించుటలో ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు.అనంతరం జిల్లా యూత్ ఆఫీసర్ ఉజ్వల్ మాట్లాడుతూ యువత ఉత్సాహంగా అన్నీ కార్యక్రమాలలో ముందు ఉండాలనీ, ముఖ్యంగా ఆదిత్య విద్యార్థులు అన్నింటా ముందుండడం అభినందనీయమనీ, ఇటీవల జరిగిన జిల్లా యువజనోత్సవాలలో ఆదిత్య విద్యార్థులు పలు పోటీలలో ప్రథమ స్థానంలో నిలబడడం గుర్తుచేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్య అతిధులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి యస్ చక్రవర్తి మరియు అధ్యపక బృందం పాల్గొని తమ సహాయ సహకారాన్ని అందించారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, నవంబర్ 26, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని నరసన్నపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ దినాన్ని భారతదేశ ప్రజలందరూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నారని, రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత్ర చిరస్మరణీ యమని ఆయన ప్రసాదించిన రాజ్యాంగపు హక్కుల ద్వా రా మాలాంటి ఎంతోమంది శాసన సభ్యులుగా ఉన్నారని అన్నారు. కుల మత వర్గ లింగ బేధాలు లేని లౌకిక రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, భారత ప్రజలు ఈనాడు అనుభవిస్తున్న సంక్షేమ ఫలాలు అన్ని భారత రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ స్ఫూర్తికి నిదర్శనమని, అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించి, అభివృద్ధి ఫలాలను అన్ని వర్గాలకు పంచిన రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను అందరూ కొనసాగించాలని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి నాయకులు బెవర రాము, ఉన్న వెంకటేశ్వరరావు, పీస కృష్ణ, టిడిపి నాయకులు దళిత సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గృహిణులకు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం

రణస్థలం, నవంబర్ 26, మేజర్‌న్యూస్

రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో స్వచ్ఛభారత్ లో బాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు సంకల్పంతో గృహిణులకు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు చేతుల మీదుగా రణస్థలం పంచాయతీలో చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తని ఎక్కడబడితే అక్కడ వేయరాదని మీకు ఇచ్చినటువంటి చెత్త బట్టల్లో చెత్త వేస్తే చెత్త బండి వారు వచ్చి దానిని పట్టుకు వెళ్తారని అన్నారు. పంచాయతీలో గల ప్రతి మహిళలు రాబోయే సంక్రాంతిని స్వచ్ఛ సంక్రాంతి గా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ మహాదాసు రమణయ్య , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకటరమణ , సెక్రెటరీ చంద్రశేఖర్ , కెల్ల హేమంత్ , ప్రదీప్ స్వామి, వార్డు మెంబర్లు చంద్రి నాయుడు, అప్పారావు, సీతారాం, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

